తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి..

మిట్టగాంధీపురం మాతమ్మ కొలుపు ఉత్సవాలకు ఆహ్వానం

రూ.4 లక్షల విరాళం ప్రకటించిన మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఈ నెల 29వ తేదీ నుంచి మంగళం పరిధిలోని మిట్టగాంధీ పురంలో శ్రీ మాతమ్మ కొలుపు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తుమ్మలగుంట నివాసం వద్ద తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. అంతే కాకుండా ఉత్సవాల నిర్వహణకు మోహిత్ రెడ్డి రూ.4 లక్షల విరాళాన్ని ప్రకటించారు. విరాళం ప్రకటించిన క్రమంలో గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన శ్రీ మాతమ్మ కు మోహిత్ రెడ్డి సారె సమర్పించనున్నట్లు తెలిపారు. అంతకుముందు తుడా ఛైర్మెన్ గా నియామకం నేపథ్యంలో మోహిత్ రెడ్డిని ఘనంగా సత్కరించిన ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎర్రచందనం స్మగ్లర్ల ఆటలు సాగనివ్వం-సిఐ

కారుతో సహా రు.6.55 లక్షలు విలువచేసే 8 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర - చంద్రగిరి: ఎర్రచందనం స్మగ్లర్ల ఆటలు సాగనివ్వమని చంద్రగిరి సీఐ రాజశేఖర్ పేర్కొన్నారు. కారుతో సహా 8 ఎర్రచందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రు.6.55 లక్షలు మేర ఉంటుందన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ రాజశేఖర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలు డిఎస్పి యశ్వంత్ పర్యవేక్షణలో సీఐ రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా శ్రీవారి మెట్టు సమీపంలో గల ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర ఓ కారులో ప్రయాణిస్తున్న కొంత మంది ఎర్రచందనం స్మగ్లర్లు పోలీసులను చూసి కారు దూకి పరారైనట్లు ఆయన తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి తమిళనాడుకు చెందిన ఎ.శివకుమార్-25సం.లు కడప జిల్లాకు చెంది ప్రస్తుతం తిరుపతిలో ఆటో నడుపుకుంటున్న ఆర్. మహేంద్ర-35 సం.లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పరారైన తమిళనాడుకు చెందిన వి.శక్తివేల్, కె.సుధాకర్, రాజశేఖర్, సత్యరాజ్, కలియప్పన్ పరారైనట్లు తెలిపారు. పరిశీలించగా కారులో ఉండిన 8 ఎర్రచందనం దుంగలును స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ముద్దాయిలను రిమాండ్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేదాంతపురంలో..అక్కగార్లు, మునీశ్వర ఆలయంలో కుంభాభిషేకం

హాజరైన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలో కొలువుదీరిన అక్కగార్లు, మునీశ్వర ఆలయంలో కుంభాభిషేకం శనివారం వేడుకగా సాగింది. ఈ వేడుకలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మోహిత్ రెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ చిరంజీవి రెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అక్కగార్లు, మునీశ్వర స్వామికి మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయం ముందు గోమాత కు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగరాజు రెడ్డి, రవి రెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, తిరిపాల్ రెడ్డి, కృష్ణ మూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న నేదురుమల్లి

విశాలాంధ్ర:తిరుపతి: తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా ఇన్చార్జి మంత్రి కె నారాయణస్వామి అధ్యక్షతన వెంకటగిరి నియోజకవర్గం సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి హాజరైనారు. ఈ సమీక్ష సమావేశంలో వెంకటగిరి నియోజకవర్గంలో సమస్యలను ఇన్చార్జ్ మంత్రి, జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, డి ఆర్ ఓ కోదండరామిరెడ్డి అన్ని శాఖల జిల్లా జిల్లా స్థాయి అధికారులు, వెంకటగిరి నియోజకవర్గం అధికారులు పాల్గొన్నారు.

ఆగస్టు 24న శ్రీ తిరుమలనంబి 1050వ అవతార మహోత్సవాలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: ప్రముఖ వైష్ణవాచార్యులు శ్రీ తిరుమలనంబి 1050వ అవతార మహోత్సవం ఆగస్టు 24వ తేదీ తిరుమలలోని దక్షిణ మాడ వీధిలో గల శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఉదయం 9.30 గంటల నుండి 16 మంది ప్రముఖ పండితులు శ్రీ తిరుమల నంబి జీవిత చరిత్రపై ఉపన్యసించనున్నారు.శ్రీవారి భక్తాగ్రేసరులలో ఒకరైన శ్రీ తిరుమలనంబి శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తీర్థ కైంకర్యం ప్రారంభించారు. వీరు భగవద్రామానుజుల వారికి స్వయాన మేనమామ, గురుతుల్యులు. వీరు రామానుజుల వారికి రామాయణ పఠనం చేశారని పురాణాల ద్వారా తెలుస్తోంది.ఆచార్య పురుషుడిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమలనంబికి సంబంధించిన ఒక కథ ప్రచారంలో ఉంది. తిరుమలనంబి శ్రీవేంకటేశ్వరస్వామివారి అభిషేకానికి సంబంధించిన పవిత్రజలాలను తిరుమల ఆలయానికి 8 కి.మీ దూరంలో ఉన్న పాపవినాశనం తీర్థం నుండి తీసుకొచ్చేవారు. ఒకరోజు ఆయన పాపవినాశనం నుండి నీటిని కుండలో తీసుకొస్తుండగా సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామివారు తిరుమలనంబి భక్తిని పరీక్షించాలని భావించి ఒక వేటగాని రూపంలో వచ్చి దాహంగా ఉందని, తాగడానికి నీళ్లు కావాలని అడిగారు. ఈ పవిత్రజలాలు స్వామివారి అభిషేకం కోసమని చెప్పి ఇచ్చేందుకు తిరుమలనంబి తిరస్కరించారు. అంతట వేటగాని రూపంలో ఉన్న స్వామివారు రాయి విసిరి కుండకు చిల్లుచేసి నీరు తాగారు. అందుకు తిరుమలనంబి బాధపడుతూ "వయోభారం కారణంగా నేను తిరిగి అంతదూరం పాపవినాశనం వెళ్లి స్వామివారికి అభిషేకజలం తీసుకురావడం సాధ్యంకాదు, ఈ రోజు నేను స్వామివారికి అభిషేకం చేయలేకపోతున్నా" అని దు:ఖించారు. అంతలో వేటగాని రూపంలో ఉన్న స్వామివారు "చింతించకు తాతా నేను నీ పూజకు తప్పకుండా సహాయం చేస్తా" అని తెలిపి తన చేతిలోని విల్లును ఆకాశంలోనికి ఎక్కుపెట్టి బాణం వదిలారు. వెంటనే వినీలాకాశం నుండి ఉరుకుతూ నీటిధార భూమికి వచ్చింది. "ఇకపై ఈ జలాన్నే నా అభిషేకానికి వినియోగించు" అని ఆ వేటగాని రూపంలో ఉన్న స్వామివారు అదృశ్యమయ్యారు. అప్పుడు తిరుమలనంబి సాక్షాత్తు స్వామివారే బాలుని రూపంలో ప్రత్యక్షమయ్యారని గ్రహించారు. ఆనాటి నుండి నేటి వరకు ఈ తీర్థాన్నే స్వామివారి అభిషేకానికి వినియోగిస్తున్నారు. ఆకాశం నుండి వచ్చినందువల్ల ఈ తీర్థానికి ఆకాశగంగ అని నామధేయం ఏర్పడింది.

బీసీవై పార్టీ పేదవాడి గుండెచప్పుడు

సంప్రదాయ రాజకీయం కూకటివేళ్లతో పెకలిద్దాం

ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాల నేతలతో సమీక్ష !



విశాలాంధ్ర పుంగనూరు: "భారత చైతన్య యువజన పార్టీ" ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి గుండె చప్పుడుగా మారాలని.. ప్రతి పేదింటికీ మన పార్టీ పతాకం చేరాలని ఆ పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ సూచించారు.. పార్టీ రాష్ట్రస్థాయి కార్యవర్గం, వివిధ విభాగాల, క్షేత్రస్థాయి కమిటీల నియామకం నిమిత్తం మూడు రోజులుగా విజయవాడలో పార్టీ సమీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే.. తొలిరోజున ఉమ్మడి కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల నేతలతోనూ.., రెండోరోజు ఉత్తరాంధ్ర మూడు జిల్లాల నేతలతోనూ సమీక్ష జరిపిన అధినేత.. నేడు ఉమ్మడి చిత్తూరు, కడప, ప్రకాశం జిల్లాల నేతలతో సమీక్షించారు.. ఆయా జిల్లాల్లో పార్టీ పరిస్థితులు, రాజకీయ వాస్తవిక అంశాలు, నేతల పనితీరు, కార్యవర్గ నియామకం అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు..

అధినేత ఆలోచనలకు ఫిదా అయినా నేతలు!

ఈ సందర్భంగా పార్టీ లక్ష్యాలు, ఉద్దేశాలు, ప్రణాళికలను రామచంద్ర యాదవ్ వివరించారు.. పార్టీ పెట్టడానికి కారణాలు, పార్టీ నిర్మాణం, సిద్ధాంతాలు, ఈ రెండు సంప్రదాయ పార్టీలతో పోరాటంపై తన ఆలోచనలను చెప్పుకొచ్చారు.. "రైతులు, యువత, మహిళలు సహా వివిధ వర్గాలకు పార్టీ ఎటువంటి మేలు చేయనుంది..? రాష్ట్రంలో సామాన్యుడి చేతికి అధికారం దక్కాలంటే ఏం చేయాలి..? రెండు సంప్రదాయ రాజకీయ పార్టీల దశాబ్దాల తరబడి అవినీతి ఎలా సాగింది, దాన్ని ఎలా నియంత్రించాలి..? పార్టీ మ్యానిఫెస్టో రూపొందించడం వెనుక తన సుదీర్ఘ ఆలోచనలు.. ఇలా ప్రతి అంశాన్ని వివరించారు.. అధినేత ఆలోచనలు శ్రద్ధగా విని, తెలుసుకున్న నాయకులు పూర్తిగా ఫిదా అయ్యారు.. కేవలం ఒక సాధారణ రాజకీయ పార్టీగా మిగిలిపోకుండా సామాన్యుడికి ఏ విధంగా మేలు చేయాలనేది తెలుసుకున్నారు.

నెలాఖరుకి కార్యవర్గాలు సిద్ధం..?

బీసీవై పార్టీ రాష్ట్ర స్థాయి కార్యవర్గం సహా జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీల నియామకాలు ఈ నెలాఖరుతో పూర్తి చేయనున్నట్టు రామచంద్ర యాదవ్ వెల్లడించారు.. హాజరైన నాయకులతో నియోజకవర్గాల వారీగా రాజకీయ అంశాలను తీసుకుని, పార్టీ బలోపేతంపై కీలక సూచనలిచ్చారు.. సెప్టెంబరు నెల నుండి పూర్తిగా ప్రజా పోరాటాలు, ప్రజలకు చేరువయ్యే విధానాలు, కార్యక్రమాలతో పార్టీ నేతలు అందరూ క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో మూడు జిల్లాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన నాయకులూ పాల్గొన్నారు..

పంచాయతీ సెక్రటరీల కొరతతో గాడి తప్పుతున్న పంచాయతీ పాలన

ఇరుగుళం పంచాయతీ సెక్రటరీకి ఏకంగా ఎనిమిది పంచాయతీలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలోని పలు పంచాయతీలకు పంచాయతీ సెక్రటరీల కొరత వెంటాడుతోంది.28 పంచాయతీల గాను ప్రస్తుతం పదిమంది మాత్రమే పంచాయతీ సెక్రటరీలు పనిచేస్తున్నారు.ఈ నేపథ్యంలో పంచాయతీ పాలన గాడి తప్పుతోంది.పంచాయతీలలో సర్పంచ్ పాలన కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు పాలన సంబంధమైన వ్యవహారాలను ఆయా పంచాయతీ సెక్రటరీలే చూడాల్సి ఉంది.అయితే ప్రస్తుతం మండలంలోని అన్ని పంచాయతీలకు పంచాయతీ సెక్రటరీ నియామకం విషయంలో జిల్లా అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం విమర్శలు దారితీస్తుంది.ఈ క్రమంలో ఒక్కో పంచాయతీ సెక్రెటరీ పలు పంచాయతీల అదనపు బాధ్యతను మండల పరిషత్ అధికారులు కేటాయించే పరిస్థితి వచ్చింది.ఇందులో భాగంగానే ఇరుగుళం గ్రామపంచాయతీ సెక్రటరీగా పని చేస్తున్న ప్రకాష్కు ఏకంగా ఏడు పంచాయతీలకు సంబంధించి అదనపు బాధ్యతను అప్పగించారు. ఇందులో కొల్లడం, సిరణం బూదూరు,మల్లవారిపాలెం తూర్పు,కాదర్వేడు, మల్లవారిపాలెం పడమర,చెరివి,ఆరూరు తదితర పంచాయతీలు ఉన్నాయి.అలాగే మదనంబేడు పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న మాధవికి అదనంగా మూడు పంచాయతీలు,దాసుకుప్పం పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న రమణమూర్తికి,ఎన్ఆర్ అగ్రహారం పంచాయతీగా పనిచేస్తున్న కుముదకు అదనంగా రెండేసి పంచాయతీలు,జడేరి పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్న వాసుకు,రేపల్లెవాడ పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్న రజితకు కూడా అదనంగా రెండేసి పంచాయతీల ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించారు.అలాగే సత్యవేడు పంచాయతీ సెక్రటరీగా మునిరవికుమార్,పివిపురం పంచాయతీ సెక్రటరీగా లీలామాధవరావు,పెద్దఈటిపాకం పంచాయతీ సెక్రటరీగా జలజశ్రీ,కొత్తమారి కుప్పం పంచాయతీ సెక్రటరీగా లోకేష్ పనిచేస్తున్నారు.అయితే మండలంలోని సగం పంచాయతీలకు సంబంధించి ఒక్కో పంచాయతీ సెక్రటరీకి మూడు నాలుగు పంచాయతీల ఇంచార్జ్ బాధ్యతలను అపగించడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.అదనపు బాధ్యతలను అప్పగించడం వల్ల పంచాయతీ సెక్రెటరీలకు ఆయా పంచాయతీలలో పర్యవేక్షణ తలకు మించిన భారంగా మారుతుంది.ముఖ్యంగా పంచాయతీ పాలన వ్యవహారాల్లో పంచాయతీ సెక్రటరీలే కీలకంగా మారింది.ప్రధానంగా ప్రతి పంచాయతీలోనూ జిపి రిజిస్టర్,చెక్ బుక్ బాధ్యత,పన్నులు వసూళ్లు ,,గ్రామసభ నిర్వహణ,తీర్మానాలు అమలు చేయడం, గ్రామపంచాయతీ ఆస్తుల పరిరక్షణ,సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకోవడం, తాగునీటి సరఫరా,పారిశుద్ధ్యం,వీధి దీపాల నిర్వహణ,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర వాటిపై దృష్టి సారించాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీదేనని చెప్పవచ్చు.అయితే పంచాయతీ సెక్రటరీలకు ఒక పంచాయతీ కాకుండా అదనంగా నాలుగైదు పంచాయతీల ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడంతో పాలన గాడి తప్పుతుందనుటలో సందేహం లేదు.పైగాఅదనపు పంచాయతీల ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడం వల్ల పంచాయతీ సెక్రటరీల ఇబ్బందులు వర్ణాతీతంగా మారింది. మండలంలోని 28 పంచాయతీలలో కేవలం 10 పంచాయతీలకు మాత్రమే పంచాయతీ సెక్రటరీలు రెగ్యులర్గా ఉండటం వల్ల మిగిలిన 18 పంచాయతీలకు పంచాయతీ సెక్రటరీల కొరత వెంటాడుతోంది.దీనివల్ల పంచాయతీలలో పాలన సంబంధమైన వ్యవహారాలు సజావుగా కొనసాగే అవకాశాలు అంతగా ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా దీనిపై జిల్లా అధికారులు స్పందించి మండలంలో పంచాయతీ సెక్రటరీల కొరతను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకొని భర్తీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాగును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ ఆధ్వర్యంలో తొణుకుమాల గ్రామస్తుల ధర్నా

విశాలాంధ్ర - గూడూరు : మా పొలాలకు దారి చూపండి సారూ అంటూ తొణుకుమాల గ్రామానికి చెందిన 60 మంది రైతులు శనివారం సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ మాట్లాడుతూ చిల్లకూరు మండలం తొణుకుమాల గ్రామ పేద రైతులు గత కొంత కాలంగా పొలాలకు వెళ్లే రహదారి లేక అవస్థలు పడుతున్నారు. ఇటీవల నెల్లూరుకు చెందిన రమేష్ రెడ్డి సర్వే నెంబర్ 123 లో భూములను కొనుగోలు చేసి ఆ పొలానికి వెనుక వైపున ఉన్న సుమారు వంద ఎకరాల నిరుపేదలు వారి భూములలోకి వెళ్లకుండా కంచె వేశారన్నారు. దీంతో పొలంలో పైరు, ఎరువులు తీసుకెళ్లాలంటే కిలోమీటర్లు మోయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో నక్కవారి కండ్రిగ గ్రామం ఉండేదని, ఆ గ్రామానికి చెందిన రహదారులని కబ్జా చేశారని ఆరోపించారు. వెంటనే సర్వే చేయించి గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన మాట్లాడుతూ చిల్లకూరు మండల తహశీల్దార్ తో చరవాణిలో మాట్లాడారు. సమగ్ర సర్వే చేయించి పేద రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, జిల్లా సమితి సభ్యులు సీవీఆర్. కుమార్, నియోజకవర్గ కార్యదర్శి నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి జీ. రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధే నా లక్ష్యం - డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రతిపక్ష పార్టీలతో సహా ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తన లక్ష్యం మాత్రం తిరుపతి నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం మాత్రమేనని నగర పాలక డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి పునరుద్ఘాటన చేశారు. తిరుపతి నగరంలో జరుగుతున్న పనులను వేగవంతం చేసి పూర్తి చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్న అంశంపై శనివారం మున్సిపల్ అధికారులతో ఆయన కమిషనర్ దామల చెరువు హరితతో కలసి సమీక్షించారు. అభినయ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో చేపట్టబోయో పనుల్లో అవకాశం వున్నంత వరకు ప్రజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సుమారు 40 ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక మౌలిక సమస్యలకు చెక్ పెట్టాలంటే అధికారుల సహకారంతో పాటు ప్రజల సపోర్ట్ ఉండాలన్నారు. ఇందులో మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులకు ముఖ్య సూచనలు చేశారు. తిరుపతి నగరంలో ఇప్పటికే పూర్తి అయిన ఫ్రీ లెఫ్టుల గురించి కమిషనర్ హరిత మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఫ్రీ లెఫ్టుల వలన చాలా ఉపయోగకరంగ ఉన్నాయన్నారు. మరిన్ని ప్రాంతాల్లో కూడా ఫ్రీ లెఫ్టుల ఏర్పాటుకు ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. నగరంలో సుందరీకరణలో కొన్ని ముఖ్య కూడళ్ళలో పచ్చదనం పెంపు, ఆహ్లాదం, విజ్ఞానం పెంచే విగ్రహాల స్థాపన చేసే విషయంలో అధికారులు పరిశీలించాలన్నారు. ఇటివల ప్రారంభించిన మ్యూజిక్ కళాశాల ఐలాండ్ వద్ద ఏర్పాటు చేసిన సంగీత వాయిద్య నమూన పరికరాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. అదేవిధంగా ఎం.ఆర్.పల్లె సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన మహాత్మాగాంధీ దండి మార్చ్ విగ్రహాలు ప్రజల్లో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని తీసుకువచ్చిన విషయాలను కమిషనర్ వివరించి, ఆ తరహాలో మరిన్ని ఉంచేలా కొన్ని కూడళ్ళను ఎంపిక చేయాలన్నారు. అదేవిధంగా మాస్టర్ ప్లాన్ రోడ్లలో చేపట్టిన ప్రాంతాల్లోని పనుల వేగవంతానికి ఓ ప్రత్యేక ప్రణాళిక తీసుకురావాలని ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులకు సూచించారు. నగరంలో జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి పనికి అధికారులు, సిబ్బంది కృషి మరువలేనివని, అనుకున్న మేర పూర్తి చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్టుల పనులు వేగవంతంగ పూర్తి కావడానికి అధికారులు సమన్వయంతో పని చేయడమే కారణమన్నారు. అవకాశం వున్నంత వరకు మరిన్ని ఫ్రీ లెఫ్టులు తీసుకురావడానికి కృషి చేద్దామని, అనుకున్న మేరకు మాస్టర్ ప్లాన్ రోడ్లను చేపట్టి తిరుపతి నగరాభివృద్ధికి అందరం సమిష్టిగా కలిసి కృషి చేద్దామని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, సర్వేయర్ దేవానంద్, డిఈలు, ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

పేరూరు పంచాయతీలో ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం

ఇళ్ళు కట్టుకున్న ప్రతి ఒక్కరికీ వారం రోజుల్లో మీటర్లు: తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి : అర్హులకు ఎన్ఓసీల అందజేత

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ పరిధిలో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ తుడా ఛైర్మెన్, 2024 చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. శనివారం పేరూరు పంచాయతీలో బహిరంగ సమావేశం నిర్వహించి విద్యుత్ మీటర్లు అందించనున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో అర్హులకు ఎన్ఓసి అందజేశారు. ఇంటి నిర్మాణం చేపట్టినా ఏళ్లుగా విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంయుక్తంగా పేరూరు ప్రజల సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. అనుకున్నదే తడువుగా అధికారులతో మాట్లాడి.. నియోజకవర్గంలో ఏ ఒక్కరూ సమస్యలతో సతమతం కాకూడదనే లక్ష్యంగా పేరూరు పంచాయతీలోని ప్రజలకు విద్యుత్ మీటర్లు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ పేరూరు ప్రజలు విద్యుత్ సమస్యలతో చీకటి రోజులు గడిపారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అధికారులు పేరూరు ప్రజలను ఇబ్బందులకు గురిచేసేందుకు మీటర్ కనెక్షన్ లు ఇవ్వలేదన్నారు. ఎలాగైనా ప్రజల సమస్య తీర్చాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నడుంబిగించారని తెలిపారు. వారం రోజుల్లో పూర్తి స్థాయిలో ఎన్ఓసి లు జారీ ప్రక్రియ చేపట్టాలని పంచాయతీ సెక్రటరీకి సూచించారు. విద్యుత్ మీటర్ల కనెక్షన్ ల మంజూరులో ఎటువంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో ప్రజలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. మేము ఉన్నంత కాలం చెవిరెడ్డి కుటుంబాన్ని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ దామినేటి కేశవులు, జెడ్పీటీసీ రత్నమ్మ, ఉప సర్పంచ్ పరందామ రెడ్డి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు జానకి రామి రెడ్డి, ఎంపీటీసీ లు చంద్రమోహన్ రెడ్డి, నవనీతమ్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీవారి ఆర్జిత సేవల నవంబర్ నెల కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుమల : భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా టీటీడీ షెడ్యూల్ ప్రకారం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల నవంబర్ నెల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా నవంబరు నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాద పద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం ఆగస్టు 19వ తేదీ ఉదయం 10 గంటల నుండి 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్ లో టికెట్లు పొందిన భక్తులు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపా లంకార సేవాటికెట్లను ఆగస్టు 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టికెట్లను ఆగస్టు 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఆగస్టు 23వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్లను ఆగస్టు 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్ల కోటాను ఆగస్టు 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్లు ఆగస్టు 24వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.

టీటీడీ ఛైర్మన్‌కు వేదపండితుల ఆశీర్వాదం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డితో పాటు తిరుపతి నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలకు జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన అర్చకులు, వేద పండితులు ఆశీర్వాదం అందించారు. ఈ మేరకు శనివారం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేద పండితులు తిరుపతి పద్మావతి పురంలోని భూమన నివాసానికి పాలకమండలి సభ్యులతో కలసి విచ్చేసి గౌరవ పూర్వకంగా కలిశారు. తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈశ్వరుని చిత్రపటాలను బహూకరించారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డిని, నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలను సత్కరించి అభినందనలు తెలిపారు.

వైసీపీ కార్పొరేటర్ మృతి పట్ల టీటీడీ చైర్మన్ విచారం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగర 24వ డివిజన్ కార్పొరేటర్ హనుమంత్ నాయక్ మృతి పట్ల టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి విచారం వ్యక్తం చేశారు. స్థానిక భూపాల్ హౌసింగ్ లోని హనుమంత్ నాయక్ నివాసం వద్ద శనివారం ఉదయం నాయక్ పార్థివ దేహానికి భూమన పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హనుమంత్ నాయక్ మృతి వైఎస్సార్ సీపీకి తీరని లోటని భూమన పేర్కొన్నారు.

తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో

వైఎస్ఆర్సీపీలో చేరిన యువత

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పాకాల మండలం టిడిపికి చెందిన యువత వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. మండలంలోని మద్దినాయన పల్లి పంచాయతీ.. కొత్తవడ్డి పల్లికి చెందిన టీడీపీ యూత్ లీడర్లు ఎం.శశికుమార్, బి.నరేష్, కే.లక్ష్మీపతి తదితరులకు మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. శనివారం తుమ్మలగుంటలోని మోహిత్ రెడ్డి నివాసం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. యువనేత మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవా నిరతికి ఆకర్షితులమై వైఎస్ఆర్సీపీలో చేరినట్లు వెల్లడించారు.

వేపగుంట ఉప ఎన్నికల్లో

తెలుగుదేశం మద్దతుదారు ఘనవిజయం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు రూరల్ మండలం వేపగుంట 3వ వార్డు ఉప ఎన్నికలో 41ఓట్ల ఘన విజయం సాధించడం శుభప్రదమని పుత్తూరు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ఈ విజయం నాంది పలికింది అని నాయకులు పేర్కొన్నారు ఉత్కంఠభరితంగా జరిగిన ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించడం సంతోషకరమని పేర్కొన్నారు. గెలుపొందిన అభ్యర్థి ఏ.భారతి ని, తెలుగుదేశం మండల ప్రధానకార్యదర్శి వేపగుంట ఆరవ.బాలాజీని తెలుగుదేశం గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు డి.రవికుమార్, మాజీ మండల అధ్యక్షుడు కరుణా యాదవ్, తడుకు సర్పంచ్ వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ కవిత, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు శేఖర్ నాయుడు, లోకేష్, ఐటీడీపీ సభ్యులు గాలి గోపీనాథ్, తాళ్లూరి ప్రసాద్ బాబు, బుజ్జిబాబు, సుధాకర్, మాతయ్య, వెంకటేష్, చంద్రశేఖర్, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీలు జయచంద్ర, మున్నా భూపాల్, మహేష్, హమీద్ బాషా తదితరులు పాల్గొన్నారు.చరవాణి ద్వారా శుభాకాంక్షలు వేపగుంట వార్డు ఎన్నికల్లో విజయం పట్ల చరవాణి ద్వారా నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

జనార్ధన్ రెడ్డి కి గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి: జీవ దియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ, చెన్నై వారు ఈరోజు స్థానిక శ్రీ సాయిరాం హైస్కూల్ కరస్పాండెంట్ వై జనార్దన్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగినది, గత 25 సంవత్సరములుగా భాకరాపేట పరిసర ప్రాంతాలలో ఎంతో ఎంతోమందిని ఉన్నత విద్యావంతులుగా ఎంతమంది తీర్చిదిద్ది ఎన్నో ర్యాంకులు సాధించి ఎంతోమంది యువతీ యువకులకు ప్రోత్సాహాన్ని అందించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన దానికి గాను గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థుల ఉన్నతికి కృషి చేసినందుకుగాను డాక్టర్ ఆఫ్ హ్యుమానిటీ ఫర్ ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ సర్టిఫికెట్ను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయనను అప్పస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు,విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ యన్. విశ్వనాథ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి మరియు మరువత్ భాష పాల్గొని జనార్ధర్ రెడ్డి అభినందించారు.

రిలయన్స్ జువెల్స్ ఆభార్ కలెక్షన్

విశాలాంధ్ర - తిరుపతి: రిలయన్స్ జ్యూవెల్స్ ఆభార్ కలెక్షన్ ఆవిష్కరించింది. ప్రత్యేకమైన తన వార్షికోత్సవానికి గుర్తుగా, రిలయన్స్ జువెల్స్ ఈనెల 31వ తేదీ వరకు బంగారు ఆభరణాల మజూరి, వజ్రాల ఆభరణాల విలువపై 25 శాతం వరకు తగ్గింపును అందిస్తుంది. రిలయన్స్ జువెల్స్, తన 16వ వార్షికోత్సవానికి గుర్తుగా ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఆభార్ కలెక్షన్ ప్రారంభించింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ కలెక్షన్ రిలయన్స్ జువెల్స్ విజయానికి తన వినియోగదారుల మనసులలో గూడుకట్టుకున్నందుకు ఒక కృతజ్ఞతగా అందిస్తుంది.

CTP ఆపరేటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు CTP ఆపరేటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్
విశాలాంధ్ర దినపత్రిక
9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్లు మెజార్టీయే లక్ష్యం

విశాలాంధ్ర- పలమనేరు: కుప్పం నియోజకవర్గంలో టిడిపి మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడు గారికి ఈసారి లక్ష ఒట్టు మెజారిటీయే లక్ష తో కుప్పం యువత సైకిల్ రాలిలో బాగంగా కృష్ణ థాసనపల్లి గ్రామంలో నిర్వహించారు. పలమనేరు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు నాగభూషణం రాబోయే రోజుల్లో బిసి కులాలకు మంచి జరుగుతుందని తెలిపారు. అలాగేఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు కార్యకర్తలు చిత్తూరు జిల్లా కురబ కులస్తుల పార్టీ మేట్ అధ్యక్షులు బత్తి గౌడు టిడిపి కార్యకర్త వేంకటేష్ రాష్ట్ర టిడిపి బిసి మేదర సాధికారత సమితి సభ్యులు పూటుకోట వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ భర్తదామోదర్ రెడ్డి నూతనంగా తిరుపతి తుడా చైర్మన్‌గా నియమితులైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని శనివారం వరదయ్యపాలెం ఎంపీపీ పద్మ ప్రియ భర్త దామోదర్ రెడ్డి ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి సాలవాతో శతకరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు,శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బుచ్చినాయుడు కండ్రిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి, అరుదురు సర్పంచ్,శ్రీధర్ రెడ్డి, వైసిపి నాయకులు ప్రదీప్ రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

రజిని మృతదేహానికి పులమాలవేసి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని ఆర్కేవిబి పేట పంచాయతీ రాజుల కండిక గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎం.రజని మృతదేహానికి డిప్యూటీ సీఎం నారాయణస్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మంచి స్వభావం కలిగిన రజిని మృతి చెందడం బాధగా ఉందన్నారు. కుటుంబ సభ్యులు, వి ఎస్ ఎస్ రామ్మూర్తిని ఓదార్చి ధైర్యం చెప్పారు. డిప్యూటీ సీఎం వెంట మండల కన్వీనర్ శేఖర్ రాజు, సర్పంచ్ దివ్య దుశ్యాంత్, వైసిపి నాయకులు ఇవి.చందు రాజు,వెంకటరత్నం పాల్గొన్నారు.

ఈ నెల 21, నుంచి ఏపిపిఎస్‌సి పరీక్షలు

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లా కేంద్రంలోని చిత్తూరులో ఈనెల 21 22 తేదీల్లో ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహించినట్లు డిఆర్ఓ రాజశేఖర్ తెలిపారు. చిత్తూరులోని సీతమ్స్ కాలేజీలో ఈ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 390 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు వివరించారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రానికి అనుమతి లేదని ఓఎంఆర్ షీట్లో బ్లూ అండ్ బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు మాత్రమే వాడాలని తెలిపారు ఆగస్టు 21 న మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, 130 మంది అభ్యర్థులు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ పేపర్ 1. వ్రాయనున్నారని ఆగస్టు 22 న ఉదయం 9.30 గంటల నుండి 12 వరకు. 130 మంది అభ్యర్థులు సివిల్ మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ పేపర్ 2 పరీక్ష వ్రాయనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్ లలో 130 మంది అభ్యర్థులు సివిల్ మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ పేపర్ 3. పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ తో పాటు గా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా ఐ డి ప్రూఫ్ (డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డు, ఉద్యోగి అయితే ఎంప్లాయ్ ఐడి కార్డు) తీసుకురావాలని తెలిపారు.

రజిని భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న జనసేన నాయకులు

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటినగరం మండలం ఆర్కేవిబి పేట గ్రామపంచాయతీ రాజుల కండిగా గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎం.రజిని (42)కి జీడినిలో నియోజకవర్గ జనసేన బాధ్యులు డాక్టర్ పొన్న యుగంధర్ రజిని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జనసైనికులు రాఘువ, భానుచంద్రారెడ్డి, వెంకటేష్, అన్నామలై, సోమశేఖర్, నాదముని, వేలు,తిరుమల మహేంద్ర దినేష్ ధనశంకర్ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేయండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: పారిశుద్ధ్యం పెరుగుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ అన్నారు. శనివారం వెణుగోపాలస్వామి మాడ వీధిలో పంచాయతీ ఈవొ పీఎస్ మణితో కలసి పారిశుద్ధ్యాన్ని మెరుగు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరికరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి పట్టణ ప్రజలు కంకణబద్ధులై ఉండాలని కోరారు. వీదుల్లో మురుగు నీరు ప్రవహించకుండా, తాగు నీరు ఉధృకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం) రాస్ వృద్ధాశ్రమం వద్ద నిలిచిన మురుగునీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పలువురు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి హామీ

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్యం విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ , కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు మున్సిపల్ కమిషనర్ కు విన్నతి పత్రం సమర్పించడంతో కమిషనర్ అరుణ వెంటనే స్పందిస్తూ అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ గారిని, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ని ,శానిటేషన్ ఇన్స్పెక్టర్లు చ చిన్నయ్య, లోకనాథం ,నరసింహులు గార్ల ను ఎఫ్ 1 గుమస్తా ప్రకాష్లతో పాటు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ .నాగరాజు యూనియన్ గౌరవ సలహాదారులు గోపీనాథ్ , మణి,యూనియన్ నాయకులు దొరస్వామి, వాసు, జయశంకర్, సురేష్, వినాయక ,సుగుణ, శోభన్ బాబు, సుభాషిని, సుకన్య, చిత్ర , ఈశ్వరన్, వెంకట్రావు, తదితరులు జాయింట్ మీటింగ్ లో పాల్గొని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా కమిషనర్ వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని అవుల పల్లి పం. కి చేరిన బయ్యారెడ్డి పల్లి లోపెద్ద ఉప్పరపల్లి పశు వైద్యాధి కారిని డా.చందన ప్రియ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం లో 72 పశువుల ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు వేశారు.అలాగే 10 దూడల కు నట్టల వ్యాధికి ముందు ను పిచికారీ చేశారు.అలాగే 7 పాడి పశు వుల కు గర్భ కోశ వ్యాధులు కు చికిత్స నిర్వహించారు. ముద్ద చర్మ వ్యాధి రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలని పాడి రైతులు కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రక్షించండి -దేశాన్ని కాపాడండి

సిపిఐ ప్రచార బస్సు యాత్రను జయప్రదం చేయండి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు పిలుపు

విశాలాంధ్ర- పలమనేరు :స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పలమనేరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఎం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు సిపిఐ ప్రచార జాత బస్సు యాత్ర గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ .నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో తీసుకెళ్లి ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి సిపిఐ పార్టీ ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు 26 జిల్లాల్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నది.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాల పూర్తి కావస్తున్న సంక్షేమ పేరుతో రాష్ట్ర అభివృద్ధికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం పారిశ్రామిక ప్రాజెక్టులు పూర్తిగా నిర్వీర్యం అయిందని వాపోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రం 10 లక్షల కోట్లు అప్పులో చేరిందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి9 సంవత్సరాల కావస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా భారతదేశానికి ఎన్నిక కాబడిన ప్రధాన మంత్రులంతా ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పాటు చేస్తే బిజెపి మోడీ ప్రధాని ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకు ఎల్ఐసి రైల్వే విమానయానం గనులు, పోర్టులు చివరకు రక్షణ శాఖలను కూడా విక్రయించడాన్ని విమర్శించారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించి రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు విశాఖపట్నం నుండి తిరుపతి జిల్లా వరకు జరుగుతున్న బస్సు యాత్రను ప్రజలు కార్యకర్తలు ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి మద్దేల సుబ్రహ్మణ్యం, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెన్నకేశవులు ,పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబు,నాయకులు గుర్రప్ప, కదిరప్ప ,రామమూర్తి , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఉప ఎన్నికల్లో కుప్పంలో వైసిపి విజయదుందుబి

విశాలాంధ్ర - కుప్పం : వాళ్ళు చేసే దౌర్జన్యాలును ప్రజలు చూసాక ఒక ఓటు టీడీపీ కి పడదు అని, అందుకే ప్రస్తుత వార్డు ఉప ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో జరిగిన ఆరు స్థానాలకు ఐదు స్థానాలను మా వైసిపి ప్రభుత్వం కైవసం చేసుకుందని ఎమ్మెల్సీ భరత్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ భరత్ ఆయన కుప్పం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజల మధ్యలో ఏ వైసిపి నాయకులు లేరు, వారికి నియోజకవర్గం లో ఆదరణ లేదు అని అన్న టీడీపీ వాళ్ళకి ప్రస్తుతం జరిగిన వార్డు ఉప ఎన్నికల ఫలితాలే సమాధానం చెబుతోందని, ఇప్పుడు వచ్చిన ఫలితాలే మాకు ప్రజల్లో వున్న ఆదరణకు ఒక చక్కటి ఉధాహరన అని అన్నారు. ఓ పరీక్ష లాగా వార్డు ఎలక్షన్స్ జరిగింది, ఇది సూక్ష్మ స్థాయిలో జరిగింది, ప్రజలకు మంచి జరిగితే మాత్రమే ఓట్లు పడతాయి అని, ప్రజలకు మంచి జరిగింది కాబట్టే మాకు ఓట్లేసి మా వార్డ్ మెంబర్లను ప్రజలు గెలిపించారని అన్నారు. అదే పనిగా పదే పదే మా గురించి టీడీపీ వారు మాట్లాడుతున్నారు, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు, అవన్నీ అసత్యాలు అని అన్నారు. అటు ఇటు వుండేవాళ్ళు టీడీపీ బడా నేతలు అందురు ఓట్ల కోసం క్యాన్వస్ చేసినా ప్రజలు వారిని తిరస్కరించారు అని మా అభ్యర్థులను గెలిపించారు అని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మేము ఒకే సిద్దాంతం తో ముందుకు వెళ్తున్నాం సీఎం జగన్ మోహన్ రెడ్డి , మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి వున్నారు వారు అన్నట్టు గానే మీకు మా ప్రభుత్వం లో మంచి జరిగి వుంటేనే ఓట్లు వేయండి అంటున్నాం, ప్రజల కు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి వున్నాము అని అన్నారు. ఆరు వార్డు స్థానాలకు ఒక్క వార్డు స్థానం లో మాత్రమే మేము ఓడిపోవడం జరిగింది, అక్కడ గాని ప్రజలకు ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా వారికి న్యాయం చేస్తున్నామని, ఏవైనా మార్పులు వుంటే అక్కడ సరిచేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని, అక్కడ సైతం రాబోయే రోజుల్లో గెలుపొంది తీరుతామని అన్నారు. మా వైసిపి వార్డు అభ్యర్థుల గెలుపు కొరకు కష్టబడిన ప్రతి కార్యకర్త కు , నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని, మా అభ్యర్థులను గెలిపించిన ఓటర్ మహాశయు లందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఏ.ఎం.సి చైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ చంద్రబాబు డెవలప్ చేయక పోవడమే వారు ఓడిపోవడానికి కారణం అన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల అతనేదో వచ్చి గెలవక పోతే వెళ్ళిపోతాం అని అంటున్నారు, లక్ష ఓట్లు మెజారిటీ అంటున్నారు, ఈసారి చంద్రబాబు కుప్పంలో ఓడిపోవడం ఖాయమని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురించి మాట్లాడితే బాగోదు అన్నారు. మేము మా గుర్తు చూపించి మేము ఓటింగ్ కోసం ప్రచారం చేయలేదు అయినా వార్డు ఎన్నికల్లో 5 స్థానాలు గెలిచాం అని, మీరు ప్రచారం చేశారు అయినా ఓడి పోయారు అని అన్నారు. తెదేపా అధినేత చంద్ర బాబు నాయుడు ఇళ్లు కట్టుకుంటున్న పంచాయితీ లోనే వారి వార్డు సభ్యుడు ఘోరంగా ఓడిపోయారు అని, చావు దెబ్బ కొట్టాం అని అన్నారు. 2024 లో ఇపుడు ఎలా వార్డు సభ్యులు గెలుచుకున్నామో అలాగే మెజారిటీ తో ఎమ్మెల్యే గా భరత్ ని గెలిపించు కుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, మురుగేశ్, మునిరత్నం, సీపీఎం తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ కోసంభూముల ఇచ్చిన రైతులకు

నష్టపరిహారం అందించేందుకు నివేదికలు సిద్ధం చేయండి:జేసి

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో హంద్రీనీవా కాలువ నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు అర్హులైన రైతుల జాబితాను సిద్ధం చేసి నివేదిక పంపాలని జే. సి. పి శ్రీనివాసులు మండల తహసీల్దార్ చిట్టిబాబు ను ఆదేశించారు. శనివారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం లో శనివారం సాయంత్రం హంద్రీనీవా కాలువ కోసం భూములిచ్చిన నష్టపరిహారం అందని రైతులతో జే. సి. శ్రీనివాసులు, పలమనేరు రెవిన్యూ డివిజన్ అధికారి శివయ్య, హంద్రీ నీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందీప్ కుమార్ లు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు. అనంతరం హంద్రీనీవా కాలువ భూముల రైతుల నుండి సిసి ఫారాలు సేకరించి అర్హత ను బట్టి నష్టపరిహారం పొందేందుకు ఎలాంటి ఆటంకాలు లేని భూముల రైతుల జాబితాలను సిద్ధం చేసి హంద్రీనీవా కాలువ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందీప్ కుమార్ కు అందజేసేందుకు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించేందుకు తహసీల్దార్ చిట్టిబాబు వి ఆర్వోలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డి. టి బాలాజీ, ఆర్. ఐ. మోహన్ రెడ్డి, మండల సర్వేయర్ రత్నప్ప, విఆర్వోలు పాల్గొన్నారు.

పడిగలకుప్పం వార్డు విజేత వరలక్ష్మి

ఈ ఎన్నిక ఒక వార్డుకే కాదు ఇద్దరు రాజకీయ హేమాహేమీల మధ్య జరిగింది

చివరికి సేవా హృదయానికే పట్టం కట్టిన ప్రజలు



విశాలాంధ్ర - వి. కోట.. జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన సర్పంచు, వార్డు సభ్యుల ఉప ఎన్నికల్లో భాగంగా మండలంలోని చింత మాకులపల్లి, నెర్నిపల్లి, కొంగాటం పంచాయతీల్లో ఒక్కో వార్డుకు ఎన్నికలు జరగాల్సి ఉండగా చింతమాకులపల్లి, నెర్నిపల్లి పంచాయతీల్లో ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావడంతో ఆ పంచాయతీ లకు వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యారు. కాగా కొంగాటం పంచాయతీ లోని ఒకటవ వార్డు ఎన్నికలలో ఒకటవ వార్డు అయిన పడిగలు కుప్పం స్థానానికి నలుగురు మహిళా అభ్యర్థులు నామినేషన్లు వేసి ఇద్దరు మహిళా అభ్యర్థులు నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థులను ఆ పంచాయతీ లోని హేమాహేమీలైన ఇద్దరు నాయకులు చొరకొరికి మద్దతు ఇస్తూ బరిలోకి దించారు. గమ్మత్తేంటంటే ఇద్దరు అభ్యర్థులు ఒకే పార్టీకి చెందిన వారు కావడం గమనార్హం.అంతేకాదు కొంగాటం పంచాయతీ కి మొన్న జరిగిన ఎన్నికల్లో సైతం వైకాపా నుండే ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు వేసిన విషయం విదితమే. అప్పటి సర్పంచ్ ఎన్నికల్లో కేవలం 62 ఓట్లు తేడాతో ఓడిపోయిన ఒక వర్గం సర్పంచ్ అభ్యర్థి బలపరచిన అభ్యర్థే వరలక్ష్మి. అయితే అప్పటి ఎన్నికల్లో సర్పంచ్ గా ఓడినా సేవా కార్యక్రమాలు చేయడంలో స్వతహాగా ముందుండి కొంగాటం పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలోనూ పెళ్లి జరిగినా చావు జరిగినా వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తూ.. పండుగలు, పబ్బాలకు నిత్యావసర వస్తువులు అందిస్తూ.. విద్యార్థులకు, నిరుద్యోగులకు నేనున్నానంటూ సాయం అందించే వ్యాపార వేత్త కోట్ల కిరణ్ కుమార్ రెడ్డి బలపరచిన అభ్యర్థి ఎన్. వరలక్ష్మి కుక్కర్ గుర్తుపై సమీప అభ్యర్థి సుజాతమ్మ పై సుమారు 122 ఓట్ల మెజార్టీ గెలుపొందారు. వార్డులో మొత్తం 545 ఓట్లు ఉండగా అందులో 472 ఓట్లు పోలయ్యాయి. వాటిలో రెండు ఓట్లు నోటాకు పడగా వరలక్ష్మి కి 296 ఓట్లు పడగా సుజాతమ్మ కు 175 ఓట్లు వచ్చాయి. దీంతో 122 ఓట్ల మెజార్టీ సాధించిన వరలక్ష్మి గెలుపొందినట్లు అధికారులు ధృవీకరణ పత్రం అందజేశారు. ఎన్నికలను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి తో పాటు ఏఎస్పీ, ఎల్. సుధాకర్, డిఎస్పీ. ఎన్. సుధాకర్, స్థానిక సిఐ ఆశీర్వాదం, సత్యబాబు, ఎస్సై మనోహర్, పంజాని ఎస్సై శ్రీనివాసులు, ఏ ఎస్సై జయకృష్ణ, ఇంటలిజెన్స్ అధికారి మురళీ, స్పెషల్ బ్రాంచ్ అధికారి అరుణాచలం, పర్యవేక్షించారు, ఎంపీడీఓ మహేష్, ఇవోపీఆర్డీ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలపై ఉమ్మడి పోరాటం! రాష్ట్ర చరిత్రలో జగన్ వంటి హీన సీఎం లేడు

ప్రజా పోరాటాలకు సిద్ధమవుతున్న బీసీవై, జై భీమ్ భారత్ పార్టీ

విశాలాంధ్ర పుంగనూరు:- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలను పీడిస్తున్న వైసీపీ పాలనపై ఉమ్మడిగా పోరాడనున్నట్లు "భారత చైతన్య యువజన పార్టీ" - జై భీమ్ భారత్ పార్టీ" లు ప్రకటించాయి.. రాష్ట్ర చరిత్రలో జగన్ లాంటి నీచ ముఖ్యమంత్రి ఎన్నడూ లేరని, భవిష్యత్తులో కూడా ఉండరనిఅటువంటి పాలకుడిని ఏపీ నుండి తరిమి కొట్టేలా ప్రజలను చైతన్యం చేసే బాధ్యతను తాము తీసుకోనున్నట్లు ఆ పార్టీల అధినేతలు వెల్లడించారు.. ఈ మేరకు శనివారం విజయవాడలో బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్, జై భీమ్ పార్టీ అధినేత జడ శ్రవణ్ కుమార్ ల భేటీ జరిగింది. ఈ భేటీలో కీలక అంశాలను చర్చించారు. ఉమ్మడి పోరాట ప్రణాళికలు, ప్రజపోరాట అంశాలను చర్చించి, అనంతరం ఇద్దరూ కలిసి మీడియాతో మాట్లాడారు.. జగన్ మోహన్ రెడ్డి పాలనపై నిప్పులు చెరిగారు. వైసీపీని గద్దె దించి, ప్రజలకు అధికారం ఇవ్వటమే లక్ష్యమని ప్రకటించారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణంలో సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ భక్తులు ప్రజలు వాళ్ళింట్లో జరిగే శుభకార్యాలు, పుట్టినరోజు, పెళ్లిరోజున ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయ ఆవరణంలో అన్నదాని కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, డాక్టర్ భాగ్యలక్ష్మి, శృతి భాగ్యం, మౌనిక, సత్యవాణి,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వృక్షాలను పెంచండి

విశాలాంధ్ర- పలమనేరు:పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర పలమనేరు సమీపంలోని పెద్ద చెరువు పరిసరాలలో మర్రి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో దేవేంద్ర మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మర్రి, రావి, వేప, మామిడి, చింత, మరియు నేరేడు మొదలగు మహా వృక్షాలను నాటి పెంచి తరతరాలకు ఆదర్శం కావాలని చెప్పారు. మర్రి చెట్లు కనుమరుగవుతుందని, చెరువు పరిసరాలలో, గుట్టల్లో అడవి పక్కన మర్రి మొక్కలను నాటాలని చెప్పారు. మొక్కలు కావలసినవారు సంప్రదించవలసినదిగా దేవేంద్ర కోరారు.ఈ కార్యక్రమంలో శీను మొదలగువారు పాల్గొన్నారు

ఉంజల్ సేవలో కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర-నారాయణవనం : మండల కేంద్రంలోని నారాయణ వనంలో ప్రసిద్ధ చెందిన పుణ్యక్షేత్రం టీటీడీ ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకన్న కు ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి నిత్య పూజ కార్యక్రమాల అనంతరం స్వామి అమ్మవార్లకు పాలు, పెరుగు,నెయ్యి, కొబ్బరి నీళ్లు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని అధిరోహించి ఆలయ ప్రాంగణ లోపల ఊరేగించి అనంతరం ఉంజలసేవలో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత ఇన్స్పెక్టర్ భరత్, భద్రత జమేధర్ రాజశేఖర్, అర్చకులు శ్రీధర్ భట్టా చార్యులు, శ్రీనివాసభట్టాచార్యులు, ఆలయసిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో ఉండి న్యాయం చేయడమే లక్ష్యం - సాయి ప్రత్యూష

విశాలాంధ్ర - కుప్పం : శాంతిపురం మండలంలో సచివాలయ సెక్రటరీగా పనిచేస్తున్న సాయి ప్రత్యూష డిప్యూటీ కలెక్టరుగా ఎంపిక అయ్యారు. శాంతిపురం మండలం తుంసి లో నివసిస్తున్న లేట్ గుర్రప్ప, పుష్పలత దంపతుల పెద్ద కుమార్తె అయిన సాయి ప్రత్యూష కుప్పం స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసుకుని. డిల్లీలో డిగ్రీ పూర్తి చేసింది. డిగ్రీ అనంతరం రెండుసార్లు సివిల్స్ ట్రై చేసి అర్హత సాధించ లేకపోయారు. ఇంతలో తండ్రి మృతి చెందడం తో తీవ్ర మనస్తాపానికి గురై సివిల్స్ ప్రిపరేషన్ కు చెక్ పడింది, అనంతరం సచివాలయ పరీక్షలు రాసి సచివాలయ సెక్రటరీగా ఎంపికయ్యారు. కెనమాకులపల్లి పంచాయతీ సచివాలయంలో సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ మరో వైపు సివిల్స్ కు కష్టపడి తల్లి సహాయ, సహకారాలతో ప్రిపేర్ అయ్యారు. 2022 లో పరీక్షలు రాసి సివిల్స్ కు క్వాలిపై అయిన ప్రత్యూష డిప్యూటీ కలెక్టరుగా ప్రస్తుతం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సాయి ప్రత్యూష మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో ఉండి న్యాయం చేయడమే నా లక్ష్యం అని అన్నారు. కుప్పం ప్రాంతం నుండి డిప్యూటీ కలెక్టరుగా సాయి ప్రత్యూష ఎంపిక అయిన సాయి ప్రత్యూష ను, మిత్రులు, కుప్పం ప్రజలు అధిక సంఖ్యలో అభినందిస్తున్నారు.

జిజియంపీ అర్జీలపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని జక్కదన గ్రామ సచివాలయం పరిధిలో ఇటీవల నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు వాటి పరిష్కారం పై మండల స్థాయి అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఎన్ని అర్జీలకు ఎన్ని పరిష్కరించారు..ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆయా శాఖల వారీగా ఎంపీడీఓ సుధాకర్ రావు అరా తీశారు. ఈక్రమం గుర్తించిన సమస్యలు వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈక్రమం లో జక్కదన రెవెన్యూ పరిధిలో నలుగురు గిరిజనులు డికెటి పట్టాలు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించారు. ఈ సమావేశానికి కొందరు మండల స్థాయి అధికారులు హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మినారాయణ, ఎపిఓ ఇందు,ఎపియం కవిత,కార్యదర్శి బాలాజీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్.ఓ.సి.నెం. 166/2023/ఎ

కుప్పం పురపాలక సంఘం

తేది: 19.08.2023.

బహిరంగ వేలం ప్రకటన

కుప్పం పురపాలక సంఘం సంబందించి దినసరి కూరగాయల మార్కెట్టు, వారపు సంత, జంతువదశాల మరియు ప్రవేటు బస్టాండు నందు పార్కింగ్ చేసే ప్రవేటు వాహనాలకు 2023-24 సంవత్సరమునకు అనగా 23-8-2023 నుండి 31.03.2024 వరకు రుసుములు వసూలు చేసుకొనుటకు గుత్త హక్కును బహిరంగ వేలం తేది 22.08.2023న ఉదయం 11-00లకు పురపాలక కార్యాలయం నందు నిర్వహించబడును. ఆసక్తి కల వారు తేది 21-08-2023 సాయంత్రం 5.00గంటల లోపు డిపాజిట్టు డిడి/నగదు రూపంలో చెల్లించి బహిరంగ వేలంనందు పాల్గొనవచ్చును.

వ.నెం.	మార్కెట్టు పేరు	డిపాజిట్టు	సాల్వెన్సీ సర్టిఫికెట్టు
1.	దినసరి కూరగాయల మార్కెట్టు	3,00,000/-	5,00,000/-
2.	వారపు సంత	3,00,000/-	5,00,000/-
3.	జంతువదశాల	1,00,000/-	3,00,000/-
4.	ప్రవేటు బస్టాండు నందు పార్కింగ్	1,00,000/-	3,00,000/-

గమనిక: కుప్పం పురపాలక సంఘమునకు సంబందించిన పన్నులు లీజు బాకీలు వున్నవారు, వారి కుటుంబ సభ్యులు మరియు బినామిలు వేలములో పాల్గొనుటకు అనర్హులు.ఇతర వివరములకు కార్యాలయ పనివేళలో తెలుసుకొనవచ్చును.

కమిషనరు,
కుప్పం పురపాలక సంఘం.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

కేశవరం వార్డు ఎన్నికలో వైకాపా విజయం

విశాలాంధ్ర-కోట: కేశవరం పంచాయతీకి చెందిన ఐదవ వార్డుకు శనివారం జరిగిన ఉప ఎన్నికలో వైకాపా మద్దతు దారు పుల్లమ్మ 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం ఓటర్లు 208 మంది ఉండగా 187 ఓట్లు పోలయ్యాయి వాటిలో మూడు ఓట్లు చల్లనివి కావడంతో మిగతా 184 ఓట్లలో వైకాపా మద్దతు దారు పుల్లమ్మకు 97 ఓట్లు టిడిపి మద్దతుదారు రేవతికి 87 ఓట్లు వచ్చాయి దీంతో వైకాపా అభ్యర్థి 10 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వాకాడు సిఐ హరికృష్ణ,ఎస్ఐ పుల్లారావు ఆధ్వర్యంలో గట్టి భద్రత చర్యలు తీసుకున్నారు.

కోలా ఆనంద్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడిన ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు కోలా ఆనంద్ ను శనివారం ఆయన అభిమానులు శ్రీకాళహస్తిలోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. కోలా ఆనంద్ కు శుభాకాంక్షలు తెలియచేశారు. కోలా ఆనంద్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, కోలా ఆనంద్ అభిమానులు హరీష్ రెడ్డి, హరి, సతీష్, ప్రకాశ్, ఇస్మాయిల్, చందన,సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అధికారి రఘునాథరెడ్డికి నివాళులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శానిటరీ ఇన్స్పెక్టరుగా విధులు నిర్వర్తిస్తూ అన్నమయ్య జిల్లా రాజంపేట మండల పరిధిలోని రోళ్లమడుగు సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కమలాపురం రఘునాథరెడ్డికి శనివారం శ్రీకాళహస్తీశర ఆలయ ఉద్యోగులు నివాళులు అర్పించారు.ఇందులో భాగంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిపాలర భవనం వద్ద రఘునాథరెడ్డి చిత్రపటం ఉంచి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అదేవిధంగా రఘునాథరెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో రఘునాథరెడ్డి మరణించడం తమను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని పలువురు ఉద్యోగులు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు శ్రీకాళహస్తీశ్వరస్వామిని ప్రార్థించారు. కాగా రఘునాథరెడ్డి అంత్యక్రియలు సుందుపల్లె గ్రామం రెడ్డెన్నగారిపల్లెలో నిర్వహించారు.

ప్రెస్ క్లబ్‌లో ఆకట్టుకున్న ఫోటో ఎగ్జిబిషన్

అతిథులుగా హాజరై ప్రోత్సహించిన ప్రభుత్వ ప్రతినిధులు

ఏపీపిజేఏ కార్యవర్గం చే సీనియర్ ఫోటో జర్నలిస్టులకు సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ ల అసోసియేషన్ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ఛాయాచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి ప్రెస్క్లబ్లో సీనియర్ ఫోటో జర్నలిస్టుల ప్రతిభను గుర్తించే కొన్ని ఛాయాచిత్రాలని అత్యవసరంగా కలెక్ట్ చేసుకుని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్లో ఫోటోగ్రాఫర్ లకు సంబంధించిన గదిని సుందరవంతరంగా సిద్ధం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి , ఎంపీ గురుమూర్తి , మేయర్ డాక్టర్ శిరీష లతో పాటు ప్రముఖ ప్రధాన పత్రిక ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని జర్నలిజంలో ఫోటోగ్రాఫర్స్ యొక్క పాత్ర వారి ప్రాముఖ్యతను సమాజానికి వారు చేస్తున్న సేవలను కొనియాడారు ఫోటో సమాజాన్ని ఎంత ప్రభావితం చేస్తుందో తెలిపే కొన్ని ఉదాహరణలను ప్రెస్ క్లబ్ సభ్యులను ఆకట్టుకునేలా అతిథులు తెలియజేశారు ఈ సందర్భంగా (పత్రికా వార్త కు వివాదం ఉంటుందేమో గాని) ఫోటోకు వివాదం ఉండదన్నారు ఏపీపిజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళహస్తి గిరిబాబు సభ నిర్వాహకులుగా వ్యవహరించారు గోపాలకృష్ణ, మాధవ్, రమేష్ తదితర ప్రముఖ సీనియర్. ఫోటోగ్రాఫర్లను ముఖ్య అతిథుల చేత ఘనంగా సత్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కే రాధాకృష్ణ, కార్యదర్శి ఆర్ లావణ్య కుమార్ , కోశాధికారి ఎం శివయ్య, సంయుక్త కార్యదర్శులు బి శ్రీనివాసులు, భాస్కర్ , రాధాకృష్ణ కార్యవర్గ సభ్యులు పి శేఖర్, ఐ ఎన్ డి ప్రసాద్, ప్రవీణ్, శీను, సాయి కుమార్, హరిబాబు, కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఈ ఛాయాచిత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

శ్రీవాణి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ హైస్కూళ్ల విద్యార్థులు

విశాలాంధ్ర- సత్యవేడు:శ్రీసిటీ ఫౌండేషన్, శ్రీసిటీ-శ్రీవాణి ఆధ్యాత్మిక సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఇరుగుళం, మాదనపాలెం ప్రభుత్వ హైస్కూళ్ల విద్యార్థులు శనివారం శ్రీసిటీని సందర్శించి పలు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరూరు నర్సరీ ప్రాంగణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించి,గోవిందనామ స్మరణ పఠనం చేశారు. పలు ఆధ్యాత్మిక కీర్తనలకు, జానపద పాటలకు అద్భుతంగా నృత్యం చేసి అందరినీ అలరించారు.అనంతరం సమీప నర్సరీని విద్యార్థులు సందర్శించారు. శ్రీసిటీ ఉద్యానవన అధికారులు నర్సరీలోని వివిధ మొక్కల రకాలు, పెంపకం,వాటి లక్షణాలు, ఉపయోగాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పర చర్చల్లో పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇదే సమయంలో ప్రకృతి, పచ్చదనం, మొక్కలకు సంబంధించి క్విజ్ నిర్వహించి విద్యార్థులకు శ్రీసిటీ తరుపున బహుమతులు అందచేశారు.శ్రీసిటీ సందర్శనలో రెండు స్కూళ్లలోని 8,9,10 తరగతులకు చెందిన సుమారు 75 మంది విద్యార్థులు,10 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమ విద్యార్థులకు ఇదొక అద్భుతమైన అనుభవంగా ఉపాధ్యాయులు అభివర్ణించారు. తరచూ తమ విద్యార్థులకు పరిశ్రమలు, ఉద్యానవనాలు, ఇతర పలు అంశాలలో అవగాహన సందర్శనలకు అవకాశం కల్పిస్తున్న శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.పర్యటనలో పాల్గొన్న విద్యార్థులందరికీ శ్రీసిటీ నోటు పుస్తకాలు, పెన్నులు,మాండెలెజ్ వారి 'మేడ్ ఇన్ శ్రీసిటీ'క్యాడ్బరీ చాక్లెట్ల గిఫ్ట్ హాంపర్లు, అన్నప్రసాదాలు అందచేశారు. శ్రీసిటీ ఉద్యానవన అధికారి మధు రెడ్డి, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, పల్లేటి బాలాజీ విద్యార్థుల సందర్శన కార్యక్రమాలను పర్యవేక్షించారు.

విజేత స్కూల్‌లో ఘనంగా రెడ్ కలర్ డే వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శనివారం రెడ్ కలర్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు ఎరుపు రంగులో గల పండ్లు, కూరగాయలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటివి నిర్వహించడం వలన చిన్నారులకు రంగుల పై అవగాహన ఉంటుందని, అలాగే ఏ వస్తువు ఏ రంగులో ఉంటుంది అనేది తెలుసుకోవడం సులభం అవుతుందని స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుబ్బరామి రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమాసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో జోరుగా మట్కా -అంతకు మించిన స్థాయిలో లాటరీ

- వీధిన పడుతున్న పేదల జీవితాలు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో మట్కా, లాటరీ వంటి జూదం మూడు పువ్వులు... ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. మట్కా, లాటరీ కారణంగా చాలా మంది పేదల జీవితాలు వీధిన పడుతున్నాయి. జూదం అరికట్టాల్సిన అధికార యంత్రాంగం ఏ కారణంగానో దొంగ నిద్ర నటిస్తోంది. ఇదే అదనుగా మట్కా, లాటరీ నిర్వాహకులు మరింత రెచ్చి పోతున్నారు. శ్రీకాళహస్తి ప్రముఖ పుణ్యక్షేత్రం. శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం నిత్యం దేశ, విదేశాలకు చెందిన వేలాది మంది భక్తులు ఇక్కడకు వస్తుంటారు. ఇలాంటి ప్రదేశంలో శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం కాకూడదు. అసాంఘిక కార్యకలాపాలు, జూదం, దొంగతనాలు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి. అయితే శ్రీకాళహస్తిలో ఇలా జరగడం లేదు. కొంతమంది వ్యక్తులు డబ్బు సంపాదనే ధ్యేయంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మట్కా, లాటరీ వంటి జూదం ప్రోత్సహిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండు, జయరామరావువీధి, పాతబస్టాండు, కూరగాయాల మార్కెట్ తదితర ప్రాంతాలంలో మట్కా నిర్వాహకులు తిష్ట వేసి ఈ జూదం నిర్వహిస్తుంటారు. ఇక లాటరీ టికెట్ల విక్రయం చెప్పాల్సిన అవసరం లేదు. ఈ లాటరీ టికెట్లు విక్రయించే రింగ్ లీడరు శ్రీకాళహస్తిలో బహిరంగంగా ఓ కార్యాలయాన్నే ప్రారంభించాడు. ఇది అందరికీ తెలిసిన సత్యం. లాటరీ టికెట్ల నిర్వాహకులు ఎవరు అంటే ఎవరైనా చెబుతారు. ఒకప్పుడు సాధారణ జీవితం గడిపిన ఈయన లాటరీ టికెట్లు అనే చీకటి వ్యాపారంతో ఆర్థికంగా ఎంతో ఎత్తుకు ఎదిగాడు. చట్టం కాపాడే ప్రతినిధులను కూడా శాసించే స్థాయికి వచ్చాడు. ఈయనకు రాజకీయ అండకూడా పుష్కలంగా ఉండటంతో అతనిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకంజ వేస్తున్నారు. ఇక మట్కా విషయానికి వస్తే శ్రీకాళహస్తిలో ఎన్నడూ లేనంతగా ఇటీవల కాలంలో విచ్చలవిడిగా సాగుతోంది. ఓ రాజకీయ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నేత ఒకరు ఈ జూదం బాగా ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేతే పోలీసులను కట్టడి చేశారనే ప్రచారం ఉంది. ఇది ఎంతవరకు వాస్తవమో పోలీసులకే తెలియాలి. ప్రతిపక్ష పార్టీల వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తే... ఉక్కుపాదంతో అణచివేసే పోలీసు యంత్రాంగం మట్కా, లాటరీ విషయంలో ఎందుకు కఠినంగా వ్యవహరించలేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో పోలీసులు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. మట్కా, లాటరీ వంటి జూదం కారణంగా దినసరి కూలీ చేసుకుని బతికే చాలా కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి సంపాదనలో సగభాగానికి పైగా మట్కా, లాటరీ టికెట్ల కోసం ఖర్చు చేస్తున్నారు. సంపాదన జూదం కోసం ఖర్చు చేస్తుండటంతో వారి కుటుంబాలు అర్థాకలితో ఉండాల్సి వస్తోంది. ఈ జూదం కుటుంబాల్లో కలహాలు కూడా రేపుతోంది. చేసిన అప్పులు తీర్చలేక వడ్డీ వ్యాపారుల వేధింపులకు గురి కావాల్సి వస్తోంది. కొంతమంది వడ్డీ వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరిస్తున్నప్పటికీ జూదానికి బానిస అయిన వారిలో మార్పు రావడం లేదు. పోలీసులు ఇకనైనా స్పందించి మట్కా, లాటరీ నిర్వాహకులు, వాటిని ప్రోత్సహించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని పేదల కుటుంబాలను రక్షించాల్సిన అవసరం ఉంది.

మహిళలకు సుస్థిర జీవనోపాధుల కల్పనే లక్ష్యం : ఐబీడీపీఎం మాధవి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహిళలకు సుస్థిర జీవనోపాధుల కల్పనే లక్ష్యమని ఐబీడీపీఎం మాధవి చెప్పారు. శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల స్త్రీ శక్తి భవనంలో శనివారం వైయస్ఆర్ క్రాంతి పథం ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఐబీడీపీఎం మాదవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్య ఏర్పాటు చేసుకొని పొదుపు చేసుకొంటున్నారన్నారు. చిన్న చిన్న అప్పులు సక్రమంగా తిరిగి చెల్లించడం వలన నేడు గ్రామ సంఘాలు, ఉన్నతి, స్త్రీ నిధి, బ్యాంక్ లోన్స్ తో పాటు ప్రభుత్వం అందించే నవరత్నాలు ఉపయోగించుకొంటున్నారని ఆమె తెలిపారు. మహిళలు సుస్థిర జీవనోపాధులు కల్పనే లక్ష్యంగా ప్రతి మహిళ ఎదగాలన్నారు. ఎంపీపీ సంపూర్ణమ్మ మాట్లాడుతూ... జగనన్న మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నారన్నారు. మరోసారి జగనన్నను అందరూ దీవించాలని కోరారు. ఇక ఏరియా కో-ఆర్డినేటర్ కె.వి.దినేష్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు నడవడానికి ప్రభుత్వ కార్యక్రమాలు వినియోగించుకొంటూ సంఘాలు పటిష్టం చేసుకుని వారి జీవనోపాధులు పెంపొందించుకోవాలన్నారు. ఏపీఎం మునెయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అందిస్తున్న వై.యస్.ఆర్.ఆసరా, వై.యస్.ఆర్.సున్నా వడ్డీ, వై.యస్.ఆర్.చేయూత వలన అన్ని సంఘాలు ఋణాలు 99.07 శాతం సక్రమంగా తిరిగి చెల్లిస్తున్నారన్నారు. అలాగే శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రతి నిత్యం మహిళలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకొంటున్నారని తెలియ చేశారు. అనంతరం మండల సమాఖ్య అధ్యక్షురాలుగా టి.వాణి (తొండమనాడు), కార్యదర్శిగా వి.విజయ (చల్లపాళెం), కోశాధికారిగా పి.ప్రియ (ఓ.బులాయపల్లి), ఉపాధ్యక్షురాలుగా యస్.శ్రీరేఖ (చుక్కలనిడిగల్లు) ఉప కార్యదర్శిగా కె.సుబ్బమ్మ (వాగవేడు) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ వనజ, లీగల్ కో-ఆర్డినేటర్ గెరటారెడ్డి, సీసీ లు మాధవయ్య, గంగులప్ప, మురళి సి.ఆర్.పి.మాధవి, అన్ని గ్రామ సంఘాలు లీడర్లు పాల్గొన్నారు.

పుడమి తల్లిని కాపాడాలి

భావితరాలకు స్వచ్ఛమైన నీరు,గాలి అందించాలి: ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట : పుడమి తల్లిని కాపాడి, భావితరాలకు స్వచ్ఛమైన నీరు,గాలి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శనివారంనాయుడుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన నా భూమి నా దేశం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనేకమంది స్వాతంత్ర సమరయోధులు దేశం కోసం పోరాడి అసువులు బాసిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా 6 మండలాలనుంచి సేకరించి తెచ్చిన మట్టి కలిశాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, మాజీ ఎస్డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మండల జెసిఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు దారా రవి, పాలేటి నాగార్జున, పి చంద్రారెడ్డి, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య,వైసీపీ నాయకులు కటకం జయరామయ్య పాదర్తి హరినాథ్ రెడ్డి,ఆరు మండలాల ఎంపీపీలు, ఎంపీడీవోలు, పలువురు నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ-మహాశక్తి రచ్చబండ

విశాలాంధ్ర-చిట్టమూరు: మండలంలోని గుణపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గూడూరు మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో చిట్టమూరు మండలం టిడిపి కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు సూచనల మేరకు గుణపాడుగ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేతిరెడ్డి మోహన్ రెడ్డి వారి, అనుచరులు ఆధ్వర్యంలో శనివారం భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చిట్టమూరు మండల మాజీ జడ్పిటిసి సభ్యురాలు దూవ్వూరు భారతి,తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి పలువురు టిడిపి మహిళ నాయకురాలు గుణపాడు గ్రామంలో ప్రతి ఇంటికి కరపత్రాలు పంచుతూ మహిళలకు పసుపుతాడు, కుంకుమ అందజేసి గ్రామంలో మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు రానన్న ఎన్నికలలో మహిళల కొరకు ప్రత్యేకమైన పథకాలు రూపొందించడం జరిగిందని ప్రతి ఒక్కరూ చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోరావాల్సిన బాధ్యత గుర్తించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోపార్లమెంట్ కార్యదర్శి గుండాల భారతమ్మ. నియోజకవర్గ అధ్యక్షురాలు,తాళ్ళ సుబ్బమ్మ, మాజీ ఎంపీపీ ఎల్లసిరి మంజులమ్మ, కౌన్సిలర్లు పిలెల శ్రీదేవి,గుంటమడుగు సుభరత్నమ్మ, కీర్తిపార్టీ సుధ,మండల అతిధులుగా గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, గ్రామ నాయకులు సుధీర్,రమేష్ మస్తాన్, వెంకటేష్ స్థానికులు తదిరులు పాల్గొన్నారు

వృద్ధాశ్రమంలో చీరలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : ఆర్డీవో కిరణ్ కుమార్ అమ్మ పుట్టినరోజు సందర్భంగా గూడూరు పట్టణంలోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ఆర్ డి ఓ కిరణ్ కుమార్ వృద్ధులకు చీరలు, పురుషులకు పంచలు పంపిణి చేశారు అనంతరం అన్నదానం నిర్వహించారు ఆర్డీఓ కుమార్ మాట్లాడుతూ మా తల్లి పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వృద్ధాశ్రమంలో నిరాదరణకు గురైన వృద్ధుల కు వస్త్రాలు అందించడం ఆనందంగా ఉందని అన్నారు.వృద్ధాశ్రమానికి పది బియ్యం బస్తాలు అందిస్తామని అలాగే కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

యువతకు స్ఫూర్తి ప్రదాతగా ఆర్డీఓ

ఆర్డీఓ 42వ సారి రక్తదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డిఓ మాతృమూర్తి పుట్టిన రోజు సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆర్డీఓ కిరణ్ కుమార్ పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. రోజులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఆర్డివో మాట్లాడుతూ మా తల్లి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించదలిచామని దీనికి సహకారంగా బెస్ట్ ఫ్రెండ అసోసియేషన్ వారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాబోయే రోజుల్లో కూడా అసోసియేషన్ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సురేష్, నిరంజన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం లోనే ప్రజాసంక్షేమం

విశాలాంధ్ర - బాలాయపల్లి : ప్రజా సంక్షేమం టిడిపి ప్రభుత్వం తోనని మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మన్నూరు గ్రామంలో మహాశక్తి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రతి ఇంటికి తాము అందించిన సంక్షేమ పథకాలే నేడు మా కంటికి కనిపిస్తున్నాయన్నారు. మీ అందరూ ఆశీస్సులతో 2024లో చంద్రబాబుని సీఎంగా చేసుకుందామని కోరారు. అనంతరం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయి సత్యం నాయుడు, జడపల్లి కోటేశ్వరరావు, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, సి వి కే వెంకటకృష్ణ నాయుడు, జయంపు బాబు రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, కాట్రగుంట మురళి, చుట్టి గోపాల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కరుణాకర రెడ్డికి ముక్కంటి తీర్థ ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డికి శనివారం శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు. టీటీడీ పాలక మండలి అధ్యక్షులుగా భూమన కరుణాకరరెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో తిరుపతికి వెళ్లి భూమనను ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక అందించారు. టీటీడీ పాలకమండలి అధ్యక్షులుగా మరోసారి నియమింపబడినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మున్నా రాయల్, రమాప్రభ, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానితులు పాలమంగళం నీలా, వైసీపీ నేతలు కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, పాలమంగళం రవి, రమణయ్య నాయుడు, గోపి గౌడ్, వెంకటసుబ్బయ్య, లక్ష్మీపతి, బాల గౌడ్, సుధీర్, సాయి, సునీల్ వేద పండితులు శ్రీవాస్తవ్ శర్మ, ఆంజనేయులు అవధాని, మహేష్ శర్మ, వంశీ శర్మ, దేవస్థాన అధికారులు చైర్మెన్ సీసీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిటిడి చైర్మన్‌కు అభినందనలు తెలిపిన నేదురుమల్లి

విశాలాంధ్ర- వెంకటగిరి: తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మెన్ గా నియమితులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ మరియు తిరుపతి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

23న ముక్కంటి హుండీ కానుకల లెక్కింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ హుండీ ఆదాయం ఈ నెల 23వ తేదీ బుధవారం లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ఆదాయం లెక్కిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆలయ ఉద్యోగులు అందరూ ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి విధిగా హాజరు కావాలని ఈవో కేవీ సాగర్ బాబు ఆదేశించారు.

గ్రామ కమిటీ అధ్యక్షుని పరామర్శించిన పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రగిరి మండలం , మల్లయ్య పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బీగాల మహేష్ ని శనివారం చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పరామర్శించారు. మహేష్ ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గంగుడుపల్లి పంచాయతీ మండపం పల్లి గ్రామానికి చెంది అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారెడ్డి, బాలకృష్ణలను టిడిపి నాయకులతో కలిసి ఆమె పరామర్శించారు. అధైర్య పడవద్దనీ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అంతేకాకుండా వారు తొందరగా కోలుకొని పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనాలని సుధా రెడ్డి కాంక్షించారు. మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు తెలగం శెట్టి హరి, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమయపాలన ఎందుకు పాటించడం లేదు :ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర - బాలాయపల్లి : మండల శాఖ అధికారులు సమయపాలన ఎందుకు పాటించడం లేదని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మండల కేంద్రంలో ఉన్న సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ కార్యక్రమం జరిగిన ముందస్తుగా ప్రజా ప్రతినిధులే హాజరవుతున్నారు అధికారులు ఎందుకు ఆలస్యంగా హాజరవు తున్నారని ప్రశ్నించారు. ఎవరైతే ఆలస్యంగా సర్వసభ్య సమయానికి హాజరవుతున్నారో వారికి వెంటనే నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రవీంద్ర బాబుకి ఆదేశించారు.జే జే ఎం పథకం ద్వారా మండలంలో అన్ని గ్రామాలకు తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అనంతరం వెంగమాంబ పురం గ్రామ సర్పంచి బాపనపల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జగనన్న లేఅవుట్ లలో తాగునీరు బోరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇక వెంగమాంబ పురం ఎంపిటిసి చంద్రమౌళి మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో అక్క సముద్రంలో తాగునీటి కెల్లాడుతున్నారని అధికారులు దృష్టికి తీసుకువచ్చిన ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పాకపూడి గ్రామంలో శంకర్ రాజు వ్యవసాయ పొలం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం కోసం రెండు లక్షలు మంజూరయ్యాయి అయితే ఆ పనులు మాగ్రామ పొలాల్లో తమకు తెలియకుండాఎలా చేస్తారని,చేస్తే ఊరుకునేది లేదని పాకపొడి గ్రామ సర్పంచ్ మల్లెమాల గోపి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఉపాధి హామీ సిబ్బంది ఆలస్యంగా రావడంతో వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

తూతు మంత్రంగా సర్వసభ్య సమావేశం:

మండలంలో 24 పంచాయతీలు ఉండగా 13 మంది మాత్రమే హాజరు కావడం జరిగింది. ఇక పదిమంది ఎంపీటీసీలు ఉండగా 6 మంది మాత్రమే హాజరవడం జరిగింది .వీరు గైర్హాజరు కావడం అధికారులు నిర్లక్ష్యమా లేక ప్రజా ప్రతినిదుల నిర్లక్ష్యమా అనే గుసగుసలు వినపడుతున్నాయి.సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరై అభివృద్ధి పనుల పై చర్చించుకునేందుకు సర్వసభ్య సమావేశం కొనసాగింది.1994 చట్టం ప్రకారం సర్వసభ్య సమావేశంలో బయట వారు హాజరు కాకూడదు. అయితే సర్పంచుల భర్తలు హాజరు కావటం విడ్డూరంగా మారింది. ఈ కార్యక్రమంలో పాకపూడి సర్పంచి మల్లెమాల గోపి కృష్ణా రెడ్డి బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షులు పల్లంటి రాంబాబు నాయుడు, రావిళ్ల వెంకటకృష్ణ చౌదరి, డిప్యూటీ తహసీల్దార్ మస్తానయ్య, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ పెంచలయ్య, వెటర్నరీ డాక్టర్ పొత్తూరు సుధీర్ బాబు వెలుగు సీసీ లు వెంకటరమణ, ఇందిరా మండల శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.